# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-1 తేది. 8-07-2015

తెలంగాణకు హరిత హారం కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గురువారం ఖమ్మం జిల్లాలో, శుక్రవారం వరంగల్ జిల్లాలో పర్యటిస్తారు. గురువారం ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో ఖమ్మం చేరుకుని పట్టణంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాత్రికి వరంగల్ చేరుకుంటారు. శుక్రవారం ఉదయం వరంగల్ ప్రెస్ క్లబ్ భవనాన్ని ప్రారంభిస్తారు. జిల్లాలో జరిగే హరిత హారం కార్యక్రమంలో పాల్గొంటారు. శనివారం ఉదయం పటాన్ చెరువు నియోజకవర్గంలో హరిత హారం కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి.లో స్వచ్ఛ హైదరాబాద్ సమావేశం నిర్వహిస్తారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం తరపున ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో అధికారికంగా ఒకే రోజు ఇఫ్తార్ విందు ఇస్తారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అదే రోజు సాయంత్రం నిజాం కాలేజి గ్రౌండ్స్ లో జరిగే ఇఫ్తార్ విందులో పాల్గొంటారు.

---

సిపిఆర్ఓ టు సిఎం